APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 246 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, ఆగస్టు 6, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు నడవాలి

ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధివైపు అడుగులు
అందరం కలిసి నడిస్తేనే అది సాధ్యం
మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు
పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలి
కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగ రాయబోతోంది
కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**అమరావతి,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో అందరూ నష్టపోయారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అధికారులంతా అంకితం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు.


2

## పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

### సాగర్‌లో 17 గేట్లు ఎత్తిన అధికారులు

**నాగార్జునసాగర్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

ఎగువన వర్షాల నేపథ్యంలో వరద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ పూర్తిగా నిండడానికి వస్తుంది. ఉదయం 10:57 గంటలకు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సీఈ నాగేశ్వరరావు ఈఈ మల్లికార్జున రావు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేరకు ఎత్తినారు. ఎగువ నుండి వస్తున్న వరద పట్టి దశల వారీగా మొత్తం 16 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నామని సీఈ నాగేశ్వరరావు తెలియజేశారు. భారీ వర్షాలకు తోడు ఎగువన కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాజెక్టులు పొంగి పారుతుండడంతో నాగార్జునసాగర్ డ్యామ్ కు భారీ వరద పోటెత్తడం జరుగుతుంది. త సంవత్సరంలో ఆగస్టులో ఈసారి కూడా ఆగస్టులోనే నాగార్జున సాగర్ డ్యామ్ గరిష్ట నీటి మట్టానికి చేరుకోవడంతో గేట్లు తెరచుకున్నాయి. ఎగువన శ్రీశైలం డ్యామ్ వద్ద అన్ని గేట్లు ఎత్తేసి నాలుగు లక్షలకు పైగా వరద దిగువనకు వదులుతున్నారు.



దీంతో ఈ వరద వేగంగా సాగర్‌కు చేరుకుంటోంది. శ్రీశైలానికి ఎగువ నుంచి 4,00,491 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండటంతో 590 అడుగులకు గాను 583 అడుగుల నీరు ప్రస్తుతం చేరింది. సాగర్ యొక్క మొత్తం టిఎంసిలో 312 గాను 290 టీఎంసీలు నీళ్లు ఉన్నాయి గేట్ల ద్వారా43 వేల 986 క్యూసెక్కుల నీరు దిగువనకు విడుదల చేశారు.మొత్తానికి ఇన్ ఎ÷-లో 3 లక్షల 23 వేల 331 క్యూసెక్కుల వరద కొనసాగుతుంది. ఔట్ ఎ÷-లో లక్షా 63 వలే 220 క్యూసెక్కులు. కుడి ఎడమ కాలువల ద్వారా మొత్తానికి ఔట్ ఎ÷-లో 83 వేల 549 క్యూసెక్కుల వరద వచ్చే చేరుతుంది. ప్రవాహానికి అనుగుణంగా దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. వరద పెరిగే కొద్దీ మరికొన్ని గేట్లు కూడా ఎత్తి విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారు..

## వ్యవసాయ కూలీలకు కరువు

వివరాలు 2లో

## సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

జమ్మూ కశ్మీర్‌లో సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఐదేళ్ల కిందట ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిందన్నారు. దాంతో జమ్మూ కశ్మీర్‌లో పాక్, గూఢచార సంస్థ, ఐఎస్ఐ కార్యకలాపాలు చాలా వరకు అరికట్టగలిగామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డిని బీజేపీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదో వార్షికోత్సవం సందర్భంగా జమ్మూలోని బానా సింగ్ స్టేడియంలో పార్టీ నిర్వహించిన 'ఏకాత్మ మహోత్సవ్' పాల్గొని, ఆయన ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ.. సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఆర్టికల్ 370ని రద్దు చేసి, బీజేపీని పొడిగిస్తూ వచ్చిన మార్పులను చూసి ప్రజలు బీజేపీని పూర్తి మెజారిటీతో అధికారంలోకి తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన సెప్టెంబర్ 30 గడువులోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను సమీక్షించేందుకు ఈసీ బృందం ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకూ జమ్మూకశ్మీర్‌లో పర్యటించబోతున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్ఎస్ సంధు అక్కడ పర్యటించనున్నారు. మొదట రాజకీయ పార్టీలతో తొలుత కమిషన్ సమావేశం కానున్నది. సీఈవో, ఎస్పీఎన్‌వో, సెంట్రల్ ఫోర్సెస్ కోఆర్డినేటర్‌తోనూ సమీక్షించనున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో కమిషన్ సమావేశమై ఎన్నికల సహకాలపై సమీక్షించనున్నారు. ఈ నెల 10న జమ్మూలో పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమావేశమై.. ఆ తర్వాత మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే అవకాశం ఉన్నది.



## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త సెంటర్

### 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
### దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
### అమెరికాలో సీఎం రేవంత్‌తో కంపెనీ సిఇవో చర్చలు

**హైదరాబాద్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవైవేల మంది ఉద్యోగులు ఉండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సిఎస్ శాంతికుమారి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ ,క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. టి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్ ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ల్గ÷దరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## జిఎస్టీపై ఎన్‌డిఎ నేతలు నిదీయలేరా ?

తుమ్మినా...దగ్గినా జిఎస్టీ.. ఇప్పుడు జిఎస్టీతో దేశ ప్రజలు కుదేలవుతున్నారు. ఏది కొన్నా..తిన్నా జిఎస్టీ వదలడం లేదు. ఫెవికాల్ లాగా అతుకక్కు పోతున్నది. జిఎస్టీ కారణంగా అనేక రంగాలు కుదేలవుతున్నా పట్టించుకోవడం లేదు. విప్లవాత్మక నిర్ణయమని చెప్పుకుంటూ...తీసుకుని వచ్చి..ప్రజలపై రుద్దిన జిఎస్టీ వారి మెడకు గుదిబండగా మారింది. సామాన్యులు, మధ్య తరగతి వారు జలగల్లా పీల్చబడుతున్నారు. జిఎస్టీని విప్లవాత్మకమైన నిర్ణయంగా, ఆర్థిక చోదకశక్తిగా అభివర్ణించుకుంటున్న మోడీ ప్రభుత్వం ప్రజల జీవితాలను ఇది ఎలా నాశనం చేస్తుందో తెలుసుకోవడం లేదు. దీనిపై కనీసం సమీక్షించడం లేదు. బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో దీని ప్రభావంతో చితికిపోతున్న ప్రజల ఆర్థిక పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసుకుని రావడం లేదు. ఇది కేవలం ఉన్నతవర్గాలకు అన్న ప్రచారంతో మోడీ ప్రభుత్వం, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తప్పించుకుంటున్నారు. ప్రధానంగా, ఇన్సూరెన్స్ రంగం, నిర్మాణ రంగం, రియల్ రంగాలను ఇది పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ ప్రభావం మధ్యతరగతి జీవితాలను ఛిద్దరం చేస్తోంది. ఈ తరుణంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, పశ్చిమ బెంగాల్ సిఎం మమత ఆ బెనర్జీలు తొలిసారి జిఎస్టీ వాతలపై స్పందించారు. నిజానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనుసరిస్తోన్న ఆర్థిక విధానాలు, పన్నుల శ్లాబ్, గూడ్స్ సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) వసూలు చేస్తున్న తీరు అత్యధిక శాతం ప్రజలకే కాదు, సహచర కేంద్ర మంత్రులకు కూడా సంతృప్తి కలిగించడం లేదు. ఇప్పుడు తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన అభిప్రాయాన్ని నిర్మొహ మాటంగా చెప్పారు. తరవాత మమతా బెనర్జీ గళమెత్తారు. జీవితబీమా, ఆరోగ్యబీమా ప్రీమియం చెల్లింపుల పై 18శాతం జిఎస్‌టిని వసూలు చేస్తుండటాన్ని వీరు వ్యతిరేకించారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సీతారామన్‌కు గడ్కరీ లేఖ రాశారు.వెంటనే మమతా బెనర్జీ కూడా ఇదే విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ తదితరులంతా లేవనెత్తాలి. జిఎస్టీ వల్ల ఏయే రంగాలు, ప్రజలు ఎంతగా దెబ్బ తింటున్నారో చెప్పాలి. ప్రధాని మోడీతో చర్చించాలి. తెలుగు రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, వర్మ, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కూడా కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. బిజెపి ఎంపిలు ముందు వరసలో నిలవాలి. అలాగే నిర్మాణరంగంపైనా జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. దీంతో మధ్యతరగతి ప్రజలు ఇల్లు కొనుక్కోలేని దుస్థితిలో ఉన్నారు. నిర్మాణరంగంపై జిఎస్టీని తగ్గిస్తే తప్ప మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకోలేరు. ఇనుము, సిమెంట్, ప్లైవుడ్, పెయింట్స్ లాంటి వాటిపై విపరీతంగా జిఎస్టీ వసూళ్లు చేస్తున్నారు. జిఎస్టీ భారాలపై గడ్కరీ, మమతా బెనర్జీలు వెలిబుచ్చిన అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. సాక్షాత్తు కేంద్ర మంత్రే జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలని సూచించడం ప్రభుత్వాన్ని ఒక విధంగా హెచ్చరించ డమే. జీవిత బీమా, ఆరోగ్య బీమా ఈ రెండిటిపైనా జిఎస్‌టిని విధించడం ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా పరిణమించిందని పేర్కొన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై ఏకంగా 18 శాతం జిఎస్‌టి విధించడం దేశప్రజల ఆరోగ్యభద్రతను ప్రభావితం చేస్తున్నట్టు గడ్కరీ అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైన మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టి వసూలు చేయడం ప్రతిబంధకంగా మారిందని లేఖలో స్పష్టం చేశారు. ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టిని విధించడం తో బీమారంగం తీవ్రంగా దెబ్బతింటోందని, నాగపూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్‌ఐసి) ఎంప్లాయిస్ యూనియన్ నితిన్ గడ్కరీకి ఇటీవలనే ఓ వినతి పత్రాన్ని సమర్పించింది. అది గడ్కరీని తీవ్రంగా ప్రభావితం చేసింది. నాగ్‌పూర్ నుంచే నితిన్ గడ్కరీ లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. జీవిత బీమా ప్రీమియంపై జిఎస్‌టి విధించడం అంటే ప్రజలను అనిశ్చిత వాతావరణంలోకి నెట్టేసినట్టయిందని, కుటుంబానికి ఎంతో కొంత రక్షణ కల్పించాలనుకునే ప్రతి మధ్యతరగతి కుటుంబీకుడు దీనివల్ల తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నాడని,నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ స్పష్టం చేసింది. ప్రీమియంపై జిఎస్‌టి ఎత్తివేస్తే వారిని మళ్లీ జీవిత బీమా, ఆరోగ్య బీమా కవరేజీల వైపు ఆకర్షితులను చేయవచ్చని తేల్చిచెప్పింది. ఇదే విషయాన్ని నితిన్ గడ్కరీ.. నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో వివరించారు. గడ్కరీ లేక రాసిన ఒకటి రెండు రోజుల్లోనే మమతా బెనర్జీ కూడా తీవ్రంగా స్పందించారు. ముందుగా ఈ రెండు విషయాల్లో జిఎస్టీ తొలగించాలని గళం వినిపంచారు. ఈ క్రమంలో ఇప్పుడు కేంద్రమంత్రులు కూడా దీనిపై గళం విప్పాలి. విపక్షనేత రాహుల్ జిఎస్టీ గురించి మాట్లాడుతుంటే అధికార పక్షం ఎదురుదాడి చేసింది. దీనిగురంచి నిర్మలా సీతారామన్ కనీసం ప్రస్తావన కూడా చేయలేదు. నెలక లక్షా 60 వేల కోట్ల కనీస రాబడి రావడంతో జిఎస్టీ గురించి చంకులు గుద్దుకుంటున్న పాలకులు , దీనివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. ఎసి గదుల్లో కూర్చుని, విమానాల్లో తిరుగుతూ.. ప్రజల సొమ్ములతో జీతాలు పెన్షన్లు తీసుకుంటున్న ఎంపిలకు, మంత్రులకు జిఎస్టీ బాధలు పట్టడం లేదు. చేనేతపై జిఎస్టీ తొలగించాలని గతంలో అనేక విన్నాపాలు వచ్చినా పట్టించుకోలేదు. పాలు,పెరుగులను కూడా వదలకుండా పన్నులు వేయడం జుల్లు పన్నును జ్ఞప్తికి తెస్తున్నది. ఈ విషయం లో పాలకులు జిఎస్టీపై చర్చించాలి. ఇదిలా ఉండగా బీమా ఉత్పత్తులపై, ముఖ్యంగా ఆరోగ్యం, టర్మ్ ఇన్సూరెన్స్‌పై జిఎస్‌టిని హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఉందని మాజీ ఆర్థికసహాయ మంత్రి జయంత్ సిన్హా నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది. రూ. 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్లగా నిర్ణయించిన బీమా పరిశ్రమ మూలధన అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం తరఫున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా 'ఆన్ ట్యాప్ ' బాండ్లను జారీ చేయవచ్చని కూడా సూచించింది. జిఎస్‌టి అధిక రేట్ల వలన ప్రీమియం భారం అధికమవుతుందని, ఇది బీమా పాలసీలను పొందడంలో ఆటంకానికి దారి తీస్తున్నదని కమిటీ సూచించింది. ఆరోగ్యబీమా ప్రీమియంలపై జిఎస్‌టి ఉపసంహరణ సూచనను పరిశీలించాలని ఆర్థికమంత్రి సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు. వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇలాంటి రంగాలపై అసలు జిఎస్టీ విధించడమే అన్యాయం. అలాగే నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు కూడా జిఎస్టీని హేతుబద్ధీకరించాల్సి ఉంది. లేకుంటే ప్రజలు ఇళ్లు కొనుక్కోవడం దుర్లభం కాగలదు.జిఎస్టీతో ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్న కేంద్రం దుబారా ఖర్చులు మాత్రం తగ్గించుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల పన్నులు కట్టలేక మధ్యతరగతి ప్రజల నడ్డి విరుగుతోంది. పన్నులు కట్టే ప్రజలకు జవాబుదారీ లేకుండా పోతోంది.

# వ్యవసాయ కూలీలకు కరువు

**గ్రామాల్లో వ్యవసాయ పనులకు ఇబ్బందులు**
**ఉపాధిని అనుసంధానం చేయాలన్న డిమాండ్**
**రూపాయి బియ్యం పథకం దుబారాపై నోరుమెదపని పాలకులు**

**విజయవాడ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**


కిలో బియ్యం పథకంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దుబారా జరుగుతోంది. పోడీపడి పాలకులు ఉచిత పథకాలను వరదలా పారిస్తున్నారు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్ను డబ్బులు పందేరం చేస్తున్నారు. ఎపిలో గత సిఎం జగన్ హయాంలో బటన్ నొక్కితే..కెసిఆర్ బటన్ నొక్కకుండానే పంచారు. అందుకే ఇద్దరు సిఎంలు కలసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో ఖజానా ఎప్పుడో ఖాళీ అయ్యింది. ఇప్పుడు అప్పులు భూతంలా వెంటాడుతున్నాయి. ఇదేమిటని అడిగితే ..అప్పులు చేయకుంటే ఎలా అని ఎదురుదాడి చేసారు. అప్పులతో ఆస్తులు సృష్టిస్తున్నామని, పేదల కడుపు నింపుతున్నామని ఘనంగా చెప్పుకున్నారు. సబ్సిడీ పథకాలకు ప్రజలను అలవాటు చేసి వారిని నిర్వీర్యులుగా చేయడంలో నేటికీ ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో కూలీలు దొరకడం కష్టంగా మారింది. వ్యవసాయ కూలీల సంగతి చెప్పనక్కర్లేదు. ధరల విషయంలో పల్లెలకు పట్టణాలకు తేడా లేకుండా పోయింది. కూలీనాలీ చేసుకునే వారు కిక్కులేనిదే ఉండడం లేదు. దీంతో సంపాదించిన దాంట్లో అధిక భాగం తాగడానికే తగలేస్తున్నారు. ఉపాధిహామీ కింద నిర్మాణాత్మక పనులు చేయించాలన్న డిమాండ్‌పై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం లేదు. వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న వినతులను పక్కన పెట్టింది. ఉపాధి హామీకింద ఏటా వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నా ..పనికి తగ్గట్లుగా చేసిన పనులు జరగడం లేదు. దీనిని సమీక్షించాలన్న కనీస పరిజ్ఞానం కూడా ప్రభుత్వానికి కలగడం లేదు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ కూలీలు కరువయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో కూలీలు ఎందుకు దొరకడం లేదన్న విషయం ప్రపంచాన్ని సైతం ఆందోళనకు గురి చేస్తోంది. దీన్ని ఎలా అధిగమించాలో ఆలోచన చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా రూపాయికే కిలో బియ్యం పథకాన్ని కొనసాగించడం సబబుకాదని గుర్తించడం లేదు. రూపాయి బియ్యం తినేవారు ఇప్పుడు రాష్ట్రాల్లో లేరు. ఈ పథకాన్ని పునః సమీక్షించడం వల్ల వేలకోట్ల రూపాయల వృధాను అడ్డు కోవచ్చు. అయినా సమీక్షించడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సాహసించడం లేదు. రూపాయికి కొత్తతిమీర కట్ట కూడా రాని రోజుల్లోఈ పథకం కోసం వేలకోట్లు ప్రజల ధనాన్ని దుబారా చేస్తున్నారు. ఈ బియ్యం పథకం ప్రభుత్వాలకు గుదిబండగా మారినా ఓటు బ్యాంక్ కోసం దీని జోలికి వెళ్లడం లేదు. ఓట్లతో ముడిపడి ఉన్న ఈ పథకాన్ని తొలగించాల్సిందే. తెలుగు రాష్ట్రాల ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతున్న కిలో రూపాయి బియ్యాన్ని తక్షణం తొలగించడం ద్వారా ప్రజల సొమ్ముకు రక్షణగా నిలవాలి. బహిరంగ మార్కెట్‌లో కిలో 60 రూపాయల బియ్యం అమ్ముతున్నారు. ఇంత వ్యత్యాసంతో బియ్యం అందిస్తున్నా పేదలు ఈ బియ్యాన్ని అమ్ముకోవడం ద్వారా వ్యాపారాం చేస్తున్నారు. ఆర్థిక మాంద్యంతో అతలాకుతలం అవుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పథకంపై సమీక్షించి అక్రమాలను అరికట్టాలి. కొందరికి ఈ పథకం వరంగా మారింది. బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్న ఘటనలు కూడా ఉన్నాయి. మరోవైపు కిలో రూపాయికే ఇస్తున్న చౌక బియ్యం అక్రమంగా రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్నాయి. ఇటీవల ఎపిలో ఇలా సరిదహద్దులు దాటుతున్న బియ్యాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టుకున్నారు. పేదలు కడుపునిండా తినాలన్న ఈ పథకం ఇప్పుడు కొందరికి వ్యాపారంగా మారింది. మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. అలాగే రీసైక్లింగ్ పేరుతో సన్నబియ్యంగా మార్చి అమ్ముకునే వ్యాపారంగా మారింది. చెక్‌పోస్టులు,తనిఖీ కేంద్రాలు, పోలీసులు ఉన్నా బియ్యం రవాణాను అడ్డుకోలేక పోతున్నారు. ఎవరి స్థాయిలో వారికి మామూళ్లు అందుతుండటంతో వ్యాపారం జోరుగా సాగుతోందన్నది కఠోర సత్యం. ఫలితంగా పేదలపేరుతో సర్కార్ అందచేస్తున్న బియ్యం అక్రమార్కులకు వ్యాపారంగా మారింది. ఇక కొందరు ఈ బియ్యాన్ని అమ్ముకుని సన్నబియయం కొనుక్కుని తింటున్నారు. చాలామంది తెల్ల రేషన్ కార్డుదారులు ఈ బియ్యాన్ని అమ్ముకోవడానకే ఇష్టపడుతున్నారు. అందుకే బియ్యం కార్డులు కావాలని ఆందోళనలు చేస్తున్నారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు సంగతి ఎలా ఉన్నా లక్ష్యం మాత్రం నీరుగారుతోంది. తద్వారా ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న నిధులు వృధా అవుతున్నాయి. బియ్యం పథకం కోసం సబ్సిడీ రూపంలో వేలకోట్లతో పాటు పెద్ద యంత్రాంగం పనిచేయాల్సి వస్తోంది. ఇలాంటి దుబారాను అరికట్టి నిజమైన పేదలకు లబ్ది చేకూర్చేలా కార్యాచరణ చేయాలి. బియ్యం పథకాన్ని ఎత్తేసే ఆలోచన చేస్తే మంచిది. రూపాయికి విలువ లేని సమయంలో కిలో బియ్యాన్ని అందచేసి అక్రమాలకు తావీయకుండా దీనిని ఎప్పుడో తొలగించాల్సింది. రైతు బజార్లను పటిష్టం చేసి అక్కడే అన్ని సరకులను తక్కువ ధరలకు అమ్మితే పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసినవారం అవుతాం. అంతేగాని రూపాయికే బియ్యం ఇచ్చి వృధాను ప్రోత్సహించడం ప్రభుత్వాలకు మంచిది కాదు. ఉమ్మడి ఎపిలో సబ్సిడీ బియ్యం ధరను పెంచినందుకు అప్పట్లో సిఎంగా ఉన్న చంద్రబాబుపై విమర్శలు చేశారు. ఆరోజుల్లోనే ఆయన దీనిని ఐదు రూపాయలకు పెంచారు. కానీ ఇప్పుడు రూపాయికే బియ్యం కావడంతో అక్రమ వ్యాపారానికి తెరతీసారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలకు బియ్యం సేకరణ తలకు మించిన భారంగా మారింది. జాతీయ భద్రత చట్టం కింద కొంత కేంద్రం సబ్సిడీ బియ్యాన్ని అందిస్తోంది. మిగిలిన లక్షల కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించాల్సి వస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడుతోంది.

# లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు నడవాలి

**ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధివైపు అడుగులు**
**అందరం కలిసి నడిస్తేనే అది సాధ్యం**
**మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు**
**పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం**
**వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలి**
**కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగ రాయబోతోంది**
**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశా నిర్దేశం**

**అమరావతి,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో అందరూ నష్టపోయారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అధికారులంతా అంకితం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్‌గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది. ప్రజావేదికలో ఆనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కనబెట్టారు.. బ్లాక్ మెయిల్ చేశారు. పేదరిక నిర్మూలనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమంలో అధికారులు పాల్గొని ప్రజలతో మమేం కావాలని దిశానిర్దేశర చేశారు. పేదరిక నిర్మూలనకు వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలన్నారు. పార్టీ ఆఫీస్‌కి వెళ్లేటపుడు పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని.. 5వేల ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలే ఉన్నాయని చెప్పారు. జగన్ పాలనలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు, అవకతవకలు జరిగాయన్నారు. సర్వే రాళ్లు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన గతంలో చూశామని వివరించారు. ఇసుక, మైనింగ్ వ్యవహారాల్లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సీఎం సూచించారు. ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కేవలం ఇసుక తవ్వకం, రవాణాకే ఛార్జీలు వసూలు చేయాలి. రవాణా ఛార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలి. ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలి. అధికారులెవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తా.సచివాలయంలో ఇసుక బుకింగ్ చేస్తే రవాణా ఛార్జీలే చెల్లించేలా ఉండాలి. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ ఛార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు. సహజ వనరుగా వచ్చిన ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేశారు. సుప్రీం కోర్టు చెప్పినా మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇసుక విషయంలో చాలా అక్రమాలు జరిగాయి. వాటిపై సీఐడీ విచారణ చేస్తున్నాం. నిందితులను శిక్షిస్తాం. భూగర్భ జలాలను పెంచుకునేలా మనం ప్రయత్నం చేయాలి. చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు చేయాలి. ముందుగా అన్ని రిజర్వాయర్లు, చెరువులను పూర్తిగా నింపండి. గత ప్రభుత్వం గేట్ల మరమ్మతులకు డబ్బులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని చంద్రబాబు అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి భేటీ ఇదే కావడం గమనార్హం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏపీ విజన్ డాక్యుమెంట్‌ను అక్టోబర్ 2న విడుదల చేస్తామని, కలెక్టర్‌లు ఆఫీసులో మాత్రమే కాకుండా ఫీల్డ్ విజిట్ కూడా చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో అందరూ తెలుసుకోవాలన్నారు. గ్రామంలోకి వెళితే పెద్దపెద్ద సభలు వద్దని, తాను కూడా త్వరలో ఆకస్మిక తనికీలు చేస్తానని చెప్పారు. హైదరాబాద్‌ను అభివృద్ధిని చేసింది ఆఫీసర్లేనని.. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి మేము మీతో పనిచేయించాలి.. మేమే పనిచేయాలి అంటే కుదరదని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు డ్రైన్‌లలో ఐఏఎస్ ఆఫీసర్లను దించిన రోజులు కూడా ఉన్నాయన్నారు. తరువాత అంత కఠినంగా తాము పోలేదు... హైదరాబాద్‌ను కూడా మీరే బిల్డ్ చేశారని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్టు కనీస అవసరాలు అందరికి అందిచే విషంయంలో ఓ క్లారిటీ రావాలన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంటులు తెస్తే రెండు అందుబాటులోకి వచ్చాయని అయితే వాటిని డిస్మాంటిల్ చేశారన్నారు. హెడ్ క్వార్టర్‌కు రోడ్లు, కనెక్టివిటీ, పోర్టుల వృద్ధి చేయాలని, వాటితోపాటు టూరిజానికి కూడా ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. ఎంత పెట్టుబడి పెట్టామనేదానికంటే ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయన్నదే ముఖ్యమని, డెమొగ్రాఫిక్స్ మేనేజ్‌మెంట్ చేయడం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లింకింగ్ ఆఫ్ రివర్స్ అనేది మన రాష్ట్రంలో అయినా చేయగలగాలని.. అప్పుడు కరవు రహిత రాష్ట్రాన్ని చూడగలుగుతామని అన్నారు. స్కిల్ సెన్సెస్ ఇదికోర్ ప్రోగ్రాం లాస్ట్‌కు వచ్చేసరికి జిల్లా, మండల లెవల్ జీఎస్‌డీపీ కూడా తీస్తామని, వర్క్ హర్డ్, వర్క్ స్మార్ట్ , థింక్ గ్లోబల్లీ ఉండాలని, కలెక్టర్లు అందరికి చెపుతున్నామని, వారి కేరియర్ బాగుండాలి.. వారు ఎంత చేస్తే అంత ఎంకరేజ్ చేస్తాం... ఆల్ ది బెస్ట్ టూ కలెక్టర్స్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఇవాళ జరుగుతున్న కాన్ఫరెన్స్ చరిత్రాత్మకమైన కాన్ఫరెన్స్ అని, చరిత్ర తిరగరాయబోతోందని అన్నారు. అయిదేళ్లకు ముందు ఇదే కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో అప్పటి ముఖ్యమంత్రి ప్రజావేదికను కూలగొడతానని అన్నారని, గతంలో తాను సీఎం అయినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని... అయితే ఇప్పుడు మాత్రం ఆఫీసర్లలో మోరల్ దెబ్బతిన్నదని అన్నారు. ఈ రాష్ట్రానికి బ్రాండ్ ఏపీ దెబ్బతిన్నదని... అధికారుల మనోభవాలను దెబ్బతీసారన్నారు. ఢిల్లీకి ఇక్కడి నుంచి వెళ్లిన వారు కేంద్రంలో, ఆర్‌బీఐలో చాలా కీలకం అయ్యారని.. వరల్డ్ బ్యాంకులో కూడా పనిచేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న తప్పు జరిగితే దాన్ని సరిచేయెచ్చు... అయితే విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఎంతో ప్రయత్నం చేయక తప్పదన్నారు. తాను మొదటి సారి ముఖ్యమంత్రి అయినప్పుడు కరెంటులేని గ్రామాలు ఉన్నాయని... ఇప్పుడు డ్రైవర్ లెస్ కార్లు వచ్చేశాయన్నారు. గతంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాక కాంపిటేటివ్ ఎకానిమీగా పోటీ పడ్డామని.. 2029కి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గట్టిగా పనిచేస్తే 2047 నాటికి మొదటి స్థానంలోకి వెళుతామని పేర్కొన్నారు. మనం గణితంలో ఎంతో ముందున్నామని... బ్రిటిష్ వారు ఇంగ్లీష్‌ను వదిలి పెట్టిపోయారని, ఈ రెండు ఐటికి డెడ్లీ కాంబినేషన్ దాన్ని అందిపుచ్చుకున్నామన్నారు. 1995 హైదరాబాద్‌లో బెస్ట్ ఎకోసిస్టమ్ క్రియేట్ చేయగా.. దాన్ని తరువాత వచ్చిన వారు కొనసాగించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచంలో అతి ఎక్కువ పెర్ కెపిటా ఇన్ కం సాధించిన వారు ఇండియన్స్ అని.. అందులో 30 శాతం తెలుగువారు ఉన్నారన్నారు. ఈ అయిదేళ్లలో ఎన్నివిధాల ఇబ్బందులు పడ్డామో.. అన్ని విధాలా భాదింపబడ్డామన్నారు. ఎన్నికల్లో పునర్‌నిర్మాణం చేస్తామని పవన్ కళ్యాణ్, తాను హమీ ఇచ్చామని... ఇంకా ఎన్నో సమస్యలు వచ్చాయని తెలిపారు. ఈ రాష్ట్రం దశ దిశను సూచించేదిగా ఈ కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ప్రజా వేదిక ఉంటే అక్కడ పెట్టేవాళ్లమని, బటయపెట్టడం ఇష్టం లేక ఇక్కడే పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో ఒక్కసారి కూడా కలెక్టర్ కాన్ఫరెన్స్ పెట్టలేదంటే ఎంతదారుణమో అర్థం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యల్లో 80 శాతం రెవెన్యూ సంబంధిత అంశాలేనని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆ శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని చెప్పారు. స్వార్థం కోసం గత పాలకులు ఎన్నో అరాచకాలు చేశారన్నారు. అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని తెలిపారు. నిర్వీర్యమైన వ్యవస్థలను చక్కదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రజల హక్కులన్నీ నిర్వీర్యం చేసేలా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈనెలలోనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించబోతున్నట్లు చెప్పారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్


People's Motivation

సోమవారం । ఆగస్టు । 5 । 2024



# పుట్టిన గడ్డకు న్యాయం చేస్తా...





**పత్తిపాడు,ఆలూరు నాకు రెండు కళ్ళు..**
**ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు...**

**ఆలూరు, ఆగష్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

పురిటి గడ్డ ఆలూరులో పర్యటించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు.. ఆలూరు అభివృద్దే నా ద్వేయం త్రాగు నీటి సమస్య పరిష్కారనికి ప్రణాళిక కర్నూలు జిల్లాలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని గుంటూరు జిల్లా పత్తి పాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులు అన్నారు. శనివారం రాత్రి స్వగ్రామమైన ఆలూరు పట్టణానికి మొదటి సారిగా రావడం తో ఆలూరు టీడీపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆద్వర్యం లో ఘనస్వాగతం పలికి గజ మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బారీ ఊరేగింపు నిర్వహించారు. అంబేద్కర్,మహర్షి వాల్మీకి విగ్రహాల కు పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడే పుట్టి,పెరిగి,విద్యాభ్యాసం చేసిన ఆలూరు రుణం తీర్చుకుంటుటనన్నారు.. త్రాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు.. పత్తిపాడు,ఆలూరు రెండు కళ్ళు అన్నారు. అనంతరం టీడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రామాంజినేయులు సహకరించాలన్నారు.. అనంతరం టీడిపి నాయకులు , బందు మిత్రులు,పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

## సీసీ రోడ్లను నిర్మించాలి

**అడుగుతీసి అడుగు పెట్టలేని దుస్థితిలో ప్రజలు**
**ప్రమాదకరమైన లోతట్టు ఇంకుడు గుంటలు**
**అరచేతి గుప్పిట్లో పసిపిల్లల ప్రాణాలు**
**ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ చూపాలి**

**నెక్కొండ, ఆగష్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**



మండలం లోని అలంఖానిపేట గ్రామంలో పదో వ వార్డులో గౌడ సంఘం ముందు ఉన్న రోడ్డు, వర్షం పడితే అటు ప్రక్కన నడవలేని పరిస్థితి. అడుగులో అడుగులు వేసుకుంటూ ఎంత జాగ్రత్తగా వెళ్లినా జారి పడాల్సిందే. అలా ఎంతోమంది క్రిందపడి నడుములు విరగొట్టుకున్నవారు ఉన్నారు. పిల్లలు, వృద్ధులు అటుగా వెళ్లాలంటే చావుకు ఎదురెల్లినట్లే ఉంటుంది. సరైన రోడ్డు లేకపోవడంతో గ్రామ ప్రజలు రాత్రి అయితే బయటికి వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఇంతకు ముందు ఉన్న తాజా మాజీ సర్పంచ్ కు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికి ఆ వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు 20 సంవత్సరాలు దాటినా, సరైన రోడ్డు నిర్మించలేదు.హా అలాగే రెండు అడుగుల లోతులోహా ఇంకుడు గుంతలు తియ్యడం వలన వర్షాలు కారణంగా గుంతల్లో నీళ్లు నిండి ప్రమాదకరంగా ఉన్నాయి. ఇంకుడు గుంతల వలన తెలిసి తెలియని పసిపిల్లలు, వృద్ధులు, పడి ప్రాణప్రయా స్థితికి చేరుకునే అవకాశం లేకపోలేదు. కర్మకాలి జరగరని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారో.. సంబంధిత అధికారులే చెప్పాలి. అలాగే రోడ్డుపై గాని, చుట్టూ ప్రక్కలగని, గుంటలలో నీళ్లు చేరకుండహా సైడు కాలువలు నిర్మాణం చేయాలి. అలాగే పలు చోట్ల ఇంటి ముందు మూల మీద నీళ్లు దాదాపు అర ఫీటు నీళ్లు నిల్వగా ఉండడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఆలా నీళ్లు నిలవడం వలన రోడ్డు దెబ్బ తింటుంది కావున త్వరగా మరమత్తులు చేపట్టాలి రోడ్డు సమస్యలను పరిష్కరించాలి. ముఖ్యంగా రోడ్డుపై నీళ్లు నిలవడంతో దాంట్లో పాములు తేళ్లు ఉంటున్నాయి. కాబట్టి తక్షణమే నల్లాల చుట్టూ, బావి చుట్టు ముళ్ల పొదళ్లను తొలగించి, సరైన రోడ్డు మార్గం లేని రహదారులపై వెంటనే సీ సీ రోడ్లు నిర్మించాలని గ్రామస్తులంతా స్థానిక అధికారులైనటువంటి కార్యదర్శి మధు, ఎంపిడిఓ దయాకర్ విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము కార్తీక్, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్, సౌరపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌ను కలిసిన నాయకులు

**- సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి**

**శిరివెళ్ల, ఆగష్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

శిరివెళ్ల మండలానికి వచ్చిన నూతన తహసిల్దార్ బి.పుష్పకుమారిని టిడిపి నాయకులు బీసీ ఫిదా, సాదిక్, బి యం డి రఫీ, షఫీవుల్లా, జానీ, యూనుస్, సికిందర్ తదితరులు కలిశారు. తహసిల్దార్ కు పుష్ప గుచ్చం అందించే శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## జీవో నెంబర్ 77ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయండి -ఏబీవీపీ







**కర్నూలు, ఆగష్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం రోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కర్నూలు నగర శాఖ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని, గాయత్రి ఎస్టేట్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించుకుని కలెక్టరేట్ దగ్గర నిరసన తెలియజేస్తూ ప్రజా దర్బార్ లోని ఉన్నతాధికారి అయినటువంటి ఆర్డీవో శేషి రెడ్డి కి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, అలాగే ఏపీఐసెట్ 2024 కౌన్సిలింగ్లను తక్షణమే నిలిపివేసి ఫీజు రియంబర్స్ మెంట్ పై స్పష్టత ఇచ్చిన తర్వాతే కౌన్సిలింగ్ నిర్వహించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రి స్వామి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని. యువగళం పాదయాత్రలో జీవో నెంబర్ 77 లో రద్దు చేస్తామని హామీ ఇచ్చినటువంటి నారా లోకేష్ గారు నేడు మంత్రి కాగానే తను ఇచ్చినటువంటి హామీలన్నీ మైమరిచి ఏపీఐసెట్ 2024 కౌన్సిలింగ్ కు వెళ్లడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. గత ప్రభుత్వంలో విద్యార్థులకు తీరని నష్టం జరిగినందుకుగాను కొత్త ప్రభుత్వానికి నాంది పలికితే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడాన్ని విద్యార్థి పరిషత్ ఖండిస్తుంది. ఇకనైనా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించక జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలి. లేనిపక్షంలో విద్యార్థులు అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి విద్యార్థి పరిషత్ ఏమాత్రం వెనకాడదని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విశ్వవిద్యాలయం అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ నాయక్, రాజు, మహమ్మద్,జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ లోకేష్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా రెడ్ బుక్ రాజ్యాంగం

**అమరావతి,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన రెండు నెలలుగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో కూడా ఏ రోజు చూడని పోలీసు పోకడలను చూస్తున్నామని విమర్శించారు. బీహార్, యూపీ రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రేరేపిత హింస గతంలో చూశామని అన్నారు. ఏపీలో ఇప్పుడు అదే రాజకీయ ప్రేరేపిత హింస మళ్లీ చూస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన నేతల చేతిలో పోలీసులు అగౌరవం పొందుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ హింసకు సాక్షులుగా నిలుస్తున్నారని అన్నారు. పోలీసుల ముందే హత్యలు జరుగుతున్నాయని అయినా వాళ్లు ఎక్కడా సాక్ష్యం చెప్పరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిగ్గు పడాల్సిన విషయం నంద్యాలలో జరిగిన హత్య అని చెప్పారు. రిటైర్డ్ డీజీపీ,రిటైర్డ్ ఐజీ చేతిలో పోలీసు వ్యవస్థ నడుస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం లా అండ్ ఆర్డర్ లేదని, శాంతి భద్రతలు లేవని విమర్శించారు. 60 రోజులు నిండినా ఇంకా రక్త దాహం తీరలేదని పేర్ని నాని విమర్శలు చేశారు.

## నంద్యాల జిల్లాలో యువత వలసలు ఆపండి

**నంద్యాల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించండి**
**నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి**

**డిల్లీ, ఆగష్టు 05 (పీపుల్స్ మోటివేషన్) :-**



నంద్యాల లోక్ సభ పరిధిలోని యువత వలసలు ఆపాలని, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్. బైరెడ్డి శబరి కోరారు. సోమవారం లోక్ సభలో కార్మిక, ఉపాధి శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ను నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ నుంచి, ముఖ్యంగా నంద్యాల జిల్లా నుండి నిరుద్యోగ యువత ప్రతి ఏటా దేశంలోని ఇతర ప్రాంతాలకు ఉద్యోగ, ఉపాధి కోసం వలసలు పోతున్నారని, నిరుద్యోగ యువత వలసలు కేంద్రం వెంటనే ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ప్రధానమంత్రి ప్యాకేజీలో ప్రకటించిందని, ఈ 5 సంవత్సరాల వ్యవధిలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం, ఇతర అవకాశాలను సులభతరం చేయడానికి 5 పథకాలు, కేంద్ర వ్యయంతో రూ. 2 లక్షల కోట్లు. తాజా వార్షిక పీఎల్ఎఫ్ఎస్ నివేదికలలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, వ్యవసాయ రంగంలో సాధారణ స్థితిలో ఉన్న కార్మికుల శాతం 2022-23లో 45.8%గా ఉందని, తాజా వార్షిక పీఎల్ఎఫ్ఎస్ నివేదికలలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, 2017-18 నుండి 2022-23 వరకు, 15-29 సంవత్సరాల వయస్సు గల యువతకు సాధారణ స్థితిపై అంచనా వేయబడిన లేబర్ ఫోస్ పార్టిసిపేషన్ రేట్ (%బాఫ్రీ=%) ఈ రెండింటిలోనూ పెరుగుతున్న ట్రెండ్‌ను కలిగి ఉందని, దిగువ పట్టిక ప్రకారం నంద్యాల లోక్‌సభ నియోజకవర్గంతో సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువ మంది యువకులు శ్రామిక శక్తిలో చేరుతున్నారని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ వివరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని, నంద్యాల జిల్లా లో యువత వలసలు ఆపేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ శబరి కి కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి హామీ ఇచ్చారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**కర్నూలు, ఆగష్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టిడిపి స్టేట్ మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డితో కలిసి టి.బి వార్డులో రోగులకు పండ్లను అందజేశారు. అనంతరం నాయకులందరూ సుంకేసుల రోడ్డులో మొక్కలు నాటారు. ఆ తర్వాత రోజా దర్గాలో అన్నదాన కార్యక్రమం, మరియదన్ దర్గాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి టి.జి భరత్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని మన్సూర్ ఆలీఖాన్ చెప్పారు. కర్నూల్లో సేవా కార్యక్రమాలంటే గుర్తొచ్చేది టి.జి కుటుంబమే అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, నిలోఫర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నోట నీతి మాటలా

**హైదరాబాద్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడుతుందని.. తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ చేతకానితనం వలనే ఆ పార్టీ ఎమ్మెల్యేలు పక్క పార్టీల వైపు చూస్తున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేక పోతున్నారని, తప్పని పరిస్థితుల్లో వాళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నామన్నారు. కాంగ్రెస్‌లోకి వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడడానికి కేటీఆర్ చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. రాజకీయాల్లో బీఆర్ఎస్ నీతిగా వ్యవహరించడంలేదన్నారు. బీఆర్ఎస్ సరైన పద్ధతులను పాటించడం లేదని అద్దంకి దయాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్‌కు చట్టం, న్యాయం ఎందుకు కనిపించలేదన్నారు. రాజకీయాల్లో అందరికీ ఒకటే న్యాయం ఉంటుందని, మీకో న్యాయం, ఇతరులకు మరో న్యాయం ఉండదని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టపరమైన అంశాలను కాంగ్రెస్ ధీటుగా ఎదుర్కొగలదని తెలిపారు. రాష్ట్రంలో ఈ రకమైన పరిస్థితులు రావడానికి ప్రధాన కారణం కేసీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు తెలంగాణలో మాత్రమే లేవని.. దేశంలో ఇదో పక్రియగా మారిపోయిందన్నారు. టీడీఎల్పీని, సీఎల్పీని బీఆర్ఎస్‌లో విలీనం చేసుకున్నప్పుడు కేసీఆర్, కేటీఆర్‌కు సిగ్గు అనిపించలేదా అని అద్దంకి ప్రశ్నించారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాంయిపులపై మాట్లాడారు. తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయిస్తామని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, హరీశ్‌రావుతో కలిసి న్యాయకోవిదులతో సమావేశమయ్యారు. పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని కేటీఆర్ ప్రకటించారు. పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## మానవత్వం చాటుకున్న : జీవీకే



**యు కొత్తపల్లి/ పిఠాపురం, ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉప్పాడ గ్రామ పంచాయతీ రామిశెట్టిపేట లో ఉన్న ఒరిపల్లి కాసులమ్మ ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణంగా మృతి చెందినది వారి కుటుంబ సభ్యులను సోమవారం ఉప్పాడ జనసేన పార్టీ నాయకులు గంట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పరామర్శించి (జీవీకే) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం మానవత్వం అని. భగవంతుడు మనకిచ్చిన దానిలో కొంతవరకు సేవ చేయడం అనేది మానవత్వం అని ఆయన తెలిపారు. ఇందులో జనసేన పార్టీ నాయకులు పట్టా శివ ఉమ్మడి జాన్ గ్రామ పెద్దలు మడదా కొండబాబు కారే దావీదు, చొక్కా గోపి, జగన్నాథం, కృష్ణ ,సింహాద్రి, కారే కోటేశ్వరరావు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో జింకలు పార్కు ఏర్పాటు చేయండి..బోయ మునిస్వామి



**ఆలూరు, ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

గుంటూరు జిల్లా పత్తిపాడు టీడీపీ ఎమ్మెల్యే ఆలూరుప్రాంత నివాసి మాజీ ఐఏఎస్ అధికారి ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అయినందున స్వగ్రామంలో అభినదన కార్యక్రమంలో భాగంగా రామాంజనేయులు ను కలవడం జరిగింది ఆయనకు సీపీఐ యం.యల్ లిబరేషన్ పార్టీ నాయకులు బోయ మునిస్వామి ఆధ్వర్యంలో వినత పత్రం ఇవ్వడం జరిగింది తెలుగుదేశం పార్టీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం లో ఆలూరు ప్రాంతానికి జింకలపార్క్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది కానీ అప్పట్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చలేదు కానీ రైతు రాత్రి అనక పగలనకా వేసిన పంటలకు కాపలదారులు గా ఉంటూ రాత్రి జాము కాస్తున్నారు అయినప్పటికీ పంటను నాశనం చేస్తున్నాయి అందుకోసం రాష్ట్రంలో కూటమి రావడం వల్ల మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు ఇప్పటికైనా స్పందించి జింకలపార్కును ఏర్పాటు చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో రంజాన్,బాలు,పిరా,నాగరాజు,ఉచప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు

**బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్**



**వనపర్తి/పెబ్బేరు, ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లాలో గురుకుల ఉపాధ్యాయులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులపై కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. అర్ధరాత్రి 11 గంటలకు చిట్యాల బిసి గురుకుల విద్యార్థులు దాబాలలో మత్తు పదార్థాలు సేవిస్తూ కనిపించడం జరిగింది. ఈ సమస్యపై వనపర్తి జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేసి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య అంబేద్కర్ సేన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, ఇంచార్జ్ గండుశివ నాయక్ తదితరులు.

# పత్తికొండ అర్బన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఏ.జయన్న






**పత్తికొండ, ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**


పత్తికొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఏ. జయన్న సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు పట్టణంలోని ఫ్యాక్షన్ జోన్లో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పత్తికొండ అర్బన్ సీఐగా బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఏ .జయన్నను ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు బి.ఎం.సాల్ రంగడు మరియు యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో పూలదండలు వేసి శాలువాలతో సత్కరించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ.. మీడియా మిత్రులు పోలీసు శాఖ వారికి అని విధాలుగా సహకరించాలని ఏదైనా తెలిసిన సమాచారాన్ని మాకు వెంటనే తెలియచేయాలని అన్నారు.అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.నగదు లావాదేవీలలో బాగంగా సైబర్ నేరగల చేతుల్లో మోసపోతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కు డయలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గౌరవ అధ్యక్షులు ఎం. రంగన్న,సహకార దర్శి వి.హనుమంతు, లక్ష్మీనారాయణ,గోపాల్, షైక్ష వలి,తాజ్ మహమ్మద్, జాఫర్, మొహమ్మద్ ఆరిఫ్,బద్రీనాథ్, నాగేశ్వరరావు,భాస్కర్,పాండురంగడు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ కనెక్షన్‌ల గోస కాస్త పట్టించుకోండి సారు

**స్తంభాలు వేశారు కనెక్షన్ ఎక్కడ..? ట్రాన్స్ఫార్మర్ ఉన్న సిల్వర్ తీగ లేకపోవడంతోనే విద్యుత్ కనెక్షన్ సమస్య..? డబ్బులు కట్టి కొన్ని నెలలు గడిచినా పట్టించుకోని అధికారులు..?**

**దేవనకొండ ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్)**







పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంలా తయారయింది దేవనకొండ విద్యుత్ అధికారుల తీరు, విద్యుత్ కోసం రైతులు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి వెంటనే ఇస్తాం అని విద్యుత్ శాఖ అధికారులు అంటూ ఉంటారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు వేరేగా ఉన్నాయి. అధికారులు రైతుల విషయంలో కనీసం శ్రద్ధ వహించడం లేదు. విద్యుత్ కనెక్షన్లకు డబ్బులు కట్టి ఏళ్లుగా ఎదురుచూస్తున్నా అధికారులు స్పందించడం లేదు. దేవనకొండ మండలంలో గత కొన్ని నెలల నుంచి విద్యుత్ కనెక్షన్ కోసం రైతులు డిడ్ ల రూపంలో డబ్బులు చెల్లించినప్పటికీ ఇంతవరకు అయినా కూడా విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం రైతులకు శాపంగా మారింది. రైతులు పంటలు పండించుకోవాలని ఎంతో ఆశతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఎంతో ఖర్చు పెట్టి తమ పొలాల్లో నీటి బోరు వేసుకున్నప్పటికీ విద్యుత్ సమస్యతో సతమతమవుతున్నారు. స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు వచ్చినా సిల్వర్ తీగ లేకపోవడంతో విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రైతుల పొలంలో స్తంభాలు నాటినప్పటికీ ఈ సిల్వర్ తీగ లేకపోవడంతో విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేకపోతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సమస్య తలెత్తిందని రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దేవనకొండ మండలంలో గత రెండు, మూడు సంవత్సరాల నుంచి హంద్రీనీవా కాలువకు నీరు రావడంతో, మరియు చుట్టుపక్కల ఉండే చెరువులలో నీరు ఉండడంతో భూగర్భజలాలు కూడా అమాంతం పెరిగాయి. కానీ బోర్ల కింద, మోటర్ల కింద పంటలు సాగు చేసే రైతులు ఏమంత ఆనందంగా లేరు. పంట పొలాల్లో వ్యవసాయ బోర్లు వేసుకున్న సుమారు వందలకు పైగా రైతులు కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించారు. వివిధ రకాల ఛార్జీలు చెల్లించి రశీదులు కూడా తీసుకున్నారు. మరి కొందరు రైతులు ఐతే సంవత్సరం నుంచి సర్వీసులు కోసం ఎదురు చూస్తున్నారు. విద్యుత్ సర్వీసులు లేని ఈ రైతుల పక్కనున్న రైతుల సాయంతో పంటలు సాగు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు అన్న మాట వాస్తవం. విద్యుత్ శాఖ వారు ట్రాన్స్ఫార్మర్లు, 180 మీటర్ల దూరం వరకు వైరు, స్తంభాల ఖర్చును తామే భరిస్తామని చెబుతున్నారు. 180 మీటర్ల కంటే దూరం ఉంటే వాటికి అయ్యే ఖర్చు రైతులే భరించాలంటున్నారు. రైతులకు చూడ్డానికి అంతా బాగానే ఉన్నట్లు కనిపిస్తున్నా వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. 2023 సంవత్సరం లో దరఖాస్తు చేసుకున్న వారికి ఆ సంవత్సరం జూన్, జూలై వరకు కనెక్షన్లు అందించారు. ఇక ఆ తర్వాత దరఖాస్తు చేసుకున్న రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అప్పటి ప్రభుత్వం వ్యవసాయ కనెక్షన్ల గురించి పట్టించుకోవడం మానేసింది. దీంతో రైతులు సంవత్సరాల నుంచి ఎదురు చూపులు తప్పడం లేదు. ఇక దాదాపు ముగ్గురు రైతులకు కలిపి ఒక ట్రాన్స్ ఫార్మర్ ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడంటే పంటల సమయం.. సంవత్సర కాలంలో పంటలకు విరామ సమయమే రాలేదా? విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేకపోయారా అన్న ప్రశ్నకు అధికారుల నుంచి సమాధానం లేదు. దరఖాస్తు చేసుకున్న రైతులు కనెక్షన్ల కోసం ఎదురు చూస్తోంటే క్షేత్రస్థాయి సిబ్బంది తీరు దీనికి భిన్నంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దరఖాస్తు చేసుకొని నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా రైతులు తమకు కనెక్షను ఎందుకు రాలేదని ప్రశిస్తే.. మీ కంటే ముందు చాలామంది ఉన్నారని అధికారులు రైతులను మభ్యపెడుతున్నారు. ఎంతో కొంత ముట్టజెప్పుకుంటే త్వరగా కనెక్షన్ వచ్చేలా చేయిస్తామని కొంతమంది విద్యుత్ శాఖ సిబ్బంది రైతుల నుంచి డబ్బులు లాగుతున్నట్లు తెలుస్తోంది. రైతులు అధికారులకు డబ్బు ఇచ్చాక తొందరపెడితే పై నుంచి అనుమతి రావాల్సి ఉందని తప్పించుకు తిరుగుతున్నట్లు సమాచారం. కనెక్షన్లు వస్తే ఏ ఇబ్బంది లేకుండా నీరు పారించుకొని పంటలు పండించుకుందామనే రైతుల ఆశగా ఉన్నారు. చివరికి డబ్బు ఇచ్చినా పని కావడం లేదనే విమర్శలు వెల్లువడుతున్నాయి. దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని, డబ్బులు దండు కుంటున్న సిబ్బందిపైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు మేలు జరిగేలా చర్యలు చూడాలన్నారు.

# మంత్రి టి.జి భరత్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు






**కర్నూలు, ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు, పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారు. తన బర్త్ డే సందర్భంగా బొకేలు, శాలువాలు తీసుకురావద్దని మంత్రి టి.జి భరత్ అభిమానులు, పార్టీ నాయకులకు ముందుగానే విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారు గోవులకు గ్రాసం, పండ్లు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నగరంలోని పలువురు విభిన్న ప్రతిభావంతులకు టి.జి భరత్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. గాయత్రీ గోశాలలో లక్కీ 2 యూత్ గోపీనాథ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన వారందరినీ మంత్రి టి.జి భరత్ అభినందించి పండ్లు అందజేశారు. అనంతరం ఆయన అభిమానులు ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. టి.జి భరత్‌కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన సందర్భంగా పలువురు తమకు తోచినంత విరాళాలు అందజేశారు. గోవులకు గ్రాసం, ధాన్యం, కూరగాయలు అందించారు. అనంతరం కర్నూలు నగరంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా ప్రాంగణంలో టిడిపి వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ శివరాజు ఆధ్వర్యంలో నాయకులు మొక్కలు నాటారు. దీంతో పాటు నగరంలోని ధర్మపేట, అరుంధతి నగర్‌లోని వెయ్యి మందికి టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు సోమిశెట్టి హరి, సురేంద్ర లంచ్ బాక్సులు పంపిణీ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో టి.జి భరత్ అభిమానులు, టిడిపి నేతలు మొక్కలు నాటారు.

## మంత్రి టి.జి భరత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు




**కర్నూలు, ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి నవీన్.. టి.జి భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అధికారులు ఆయన్ను కలిశారు. కర్నూలుతో పాటు ఇతర జిల్లాలు, పక్కనున్న తెలంగాణ రాష్ట్రం నుండి సైతం ఆయన అభిమానులు కర్నూలుకు తరలివచ్చి మంత్రి టి.జి భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## గోసేవ ఎంతో గొప్పది.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**కర్నూల్లో ఘనంగా మంత్రి టి.జి భరత్ బర్త్ డే వేడుకలు**
**గోమాత సన్నిధిలో జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రి టి.జి భరత్**




**కర్నూలు, ఆగస్టు 05 (పీపుల్స్ మోటివేషన్):-**



గోమాతకు సేవ చేస్తే అంతా మంచి జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. కర్నూలు నగర శివారులోని డోన్ రోడ్డులోని గాయత్రీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాయత్రీ గోశాలలో మంత్రి టి.జి భరత్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తన తండ్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేష్‌తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత చండీ హెూమం, ఆయుష్ హెూమం చేశారు. అనంతరం గోవులకు గ్రాసం పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు, ఇతర శుభకార్యాల సమయంలో గోసేవ చేయడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. గోవుకి ప్రదక్షిణం చేస్తే సాక్షాత్తు 33 కోట్ల దేవతలకు ప్రదక్షిణం చేసినట్లేనని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. గోసేవ చేయడం వల్ల ఎన్నో జన్మల పాపాలు నశిస్తాయన్నారు. పవిత్రమైన గోశాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలని మంత్రి టి.జి భరత్ పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రి నివాసంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి నవీన్, తదితరులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సైన్యం చేతుల్లోకి బంగ్లాదేశ్

**ప్రధానిని రాజీనామాచేయాలన్న ఆర్మీ చీఫ్**
**తప్పించుకుని ప్రవాసంలోకి వెళ్లిన ప్రధాని హసీనా**

**ఢాకా,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**



బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేజారింది. దాంతో సైన్యం రంగంలో దిగింది. దేశం మొత్తం దాని నియంత్రణలోకి వచ్చింది. ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిరసనకారులు హింసామార్గాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. దీనికి ముందు షేక్ హసీనాకు ఆర్మీ అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పదవి నుంచి దిగిపోయేందుకు 45 నిమిషాల సమయం ఇచ్చినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే రాజీనామా చేసి, సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్రిపుర రాజధాని అగర్తలకు హసీనా చేరుకున్నారని తెలుస్తుంది. అక్కడి నుంచి లండన్‌కు వెళ్లనున్నారని సమాచారం. ఈ పరిణామాల వేళ.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. అధికారాన్ని చేజిక్కించుకోవాలని యత్నించే ప్రతిఒక్కరిని అడ్డుకోవాలని సైన్యాన్ని కోరారు. ప్రజలను, ఈ దేశాన్ని సురక్షితంగా ఉంచడం మీ బాధ్యత. ఎన్నిక కాని ప్రభుత్వం అధికారంలో కూర్చోవడానికి ఒక్క నిమిషం కూడా అనుమతించొద్దు. ప్రధానిని గద్దె దించితే మనం సాధించిన అభివృద్ధి అంతా మట్టిలో పోసినట్టవుతుంది. తిరిగిమళ్లీ పుంజుకోలేదు. మనం అలాంటి పరిస్థితిని కోరుకోం అని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఆయన ప్రధానికి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు.

# కేరళ విధ్వంసంలో సర్కార్ నిర్లక్ష్యం

**ముందస్తు హెచ్చరికలు పట్టించోలేదు**
**మండిపడ్డ కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

వయనాడ్ లో కొండచరియలు విరిగిపడి జరిగిన భారీ ఉత్పాతం, ప్రాణనష్టంపై విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. ముందస్తు హెచ్చరికలను కేరళ సర్కార్ పట్టించుకోలేదని కేంద్ర అమిత్‌షా ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ఈ క్రమంలోనే కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సోమవారంనాడు మరో సంచలన ఆరోపణ చేశారు. వయనాడ్‌లో అక్రమ గనుల తవ్వకాలు, జనవాసాల వల్లే అపార ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. అక్రమ జనావాసాలకు స్థానిక రాజకీయవేత్తల రక్షణ ఉందని, కనీసం టూరిజం పేరుతో సరైన జోన్లను కూడా వాళ్లు ఏర్పాటు చేయలేదని, ఈ ప్రాంతంలో భూకబ్జాలు జరిగాయని కేంద్ర మంత్రి ఆరోపించారు. ప్రమాదం జరిగిన ప్రాంతం 'హైలీ సెన్సిటివ్ ఏరియా' అని తెలిపారు. అటవీ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ సారథ్యంలో తాము ఇప్పటికే ఒక కమిటీ వేశామని, స్థానిక ప్రభుత్వ యంత్రాగం పరిరక్షణలో అక్కడి అక్రమ జనావాసాలున్నాయని, అక్రమ గనుల తవ్వకాలు జరుగుతున్నాయని భూపేందర్ యాదవ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, వయనాడ్‌లో గత వారం కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 222కు చేరింది. వీరిలో 99 మంది పురుషులు, 88 మంది మహిళలు, 37 మంది పిల్లలు ఉన్నారని సీఎంఓ తాజా గణాంకాలను వెల్లడించింది. వీరిలో 172 మృతదేహాలను బంధువులు గుర్తించారని, వివిధ ప్రాంతాల నుంచి 180 మృతదేహాల విడిభాగాలు లభ్యమయ్యాయని, 161 పోస్టుమార్టంలు పూర్తయ్యాయని తెలిపింది. వయనాడ్, కోజికోడ్, మలప్పురం జిల్లాల్లో 91 మంది చికిత్స పొందుతుండగా, 256 మందిని ఇప్పటికే ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి చేశారు. వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో సహా వివిధ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్‌ను బీజేపీ తోసిపుచ్చింది. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్ ప్రకారం జాతీయ విపత్తుగా ప్రకటించే అవకాశమే లేదని బీజేపీ తెలిపింది. దీనిపై యూపీఏ ప్రభుత్వ హయాం నుంచి విధానపరమైన నిర్ణయంలో ఎలాంటి మార్పు జరగలేదని తెలిపింది. ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించే ప్రొవిజన్ ఏదీ లేదని 2013 ఆగస్టు 6న అప్పటి హోం మంత్రి ముల్లపల్లి రామచంద్రన్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిన విషయాన్ని బీజేపీ సీనియర్ నేత వి.మురళీధరన్ ఫేస్‌బుక్ పేజ్‌లో పోస్ట్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం

**సన్నబియ్యంగా మార్చి అమ్మకం**
**వ్యాపారులతో డీలర్ల కుమ్మక్కు?**

**నిజామాబాద్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

రేషన్ షాపుల్లో సరఫరా చేసే కిలో రూపాయి బియ్యాన్ని తక్కువ ధరకు కొని.. వాటికి పాలిష్ పట్టించి మార్కెట్లో సన్నబియ్యంగా విక్రయిస్తున్నారు. సరిహద్దు గ్రామాల గుండా కర్నాటక, మహారాష్ట్రల్లో ఈ వ్యవహారం సాగుతోంది. రాత్రి వేళల్లో బియ్యాన్ని గోదాం నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గోదాంలో నిల్వ ఉంచిన బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించే బియ్యంలో కలిపే ప్రయత్నాలు నిత్యం జరుగుతున్నాయన్నఆరోపణలు ఉన్నాయి. దీనికి స్థానికంగా ఉన్న కొందరు డీలర్ల సహకారం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. డీలర్లకు కేటాయించే బియ్యాన్ని కొందరు పూర్తి స్థాయిలో తీసుకెళ్లకుండా నిల్వ ఉంచడం వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుట్టుగా ఇతర ప్రాంతాలకు బియ్యం తరులు తున్నాయని తెలుస్తోంది. స్థానికంగా ఉన్న కొందరి నేతల కనుసన్నల్లోనే ఇదంతా సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. లారీలు, ఇతర రవాణాల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా మన బియ్యాన్ని కర్నాటక, మహారాష్ట్రకు తరలిస్తున్నారు. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో పట్టపగలే బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వ్యాపారులతో కుమ్మకై బియ్యాన్ని అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్సు అధికారులు ఎన్నిసార్లు పట్టుకున్నా దందా మాత్రం ఆగడం లేదు. ఓ వైపు విజిలెన్స్ అధికారులు బియ్యం పట్టుకొని కేసులు నమోదు చేసుండగానే మరో చోట బియ్యం ఇతర ప్రాంతాలకు తరలుతోంది. పౌరసరఫరాల గోదాం అధికారులు పరోక్షంగా సాయం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిలో ఒక్క రూపాయికి లభించే బియ్యాన్ని చిన్న పాటి వ్యాపారులు రూ.10లకు పైగా వెచ్చించి ఆటోల్లో ఇక్కడి తరలిస్తున్నారు. తనిఖీ కేంద్రాలు, చెక్‌పోస్టులు బియ్యం వ్యాపారులకు వరంగా మారాయి.

# దక్కన్ సొసైటీ లాంటి సంస్థలను ప్రోత్సహించాలి

**సేంద్రియ పద్ధతుల్లో తృణధాన్య పంటలు పండించాలి**
**పలువురు రైతుల సూచన**



**సంగారెడ్డి,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

రేషన్ షాపుల్లో తృణధాన్యాలు అందుబాటులోకి తీసుకుని రావాలని రైతులు కోరుతున్నారు. ఆరోగ్యానికి తృణధాన్యాలు మంచివి. ఇలాంటి పంటలను ప్రోత్సహించి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సి ఉంది. ప్రధానంగా హాస్టళ్లలో విద్యార్థులకు తృణధాన్యాలతో చేసిన పదార్థాలను అందిస్తే బాలలు ధృడంగా అవుతారని వైద్యులు అంటున్నారు. సేంద్రియ పద్ధతిలో తృణధాన్యాలను ఉత్పత్తి చేయడంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ చేస్తున్న కృషి సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. దీనిని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టవచ్చు. ఈ సొసైటీ ఇచ్చిన సూచనలు పాటించి వ్యవసాయం చేస్తున్న కారణంగా రైతులు లాభాల బాటపడుతున్నారు. అయితే వీరు పండించే పంటలు ప్రజలకు ఎంతో అవసరం. ఈ దశలో ఇకపోతే గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చౌక ధరల దుకాణాల ద్వారా జొన్నలు పంపిణీ చేసేందుకు కసరత్తు చేయాలని కోరుతున్నారు. అలాగే, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు చిరు, తృణ ధాన్యాల ఆహారాన్ని అందించాలని కూడా సూచిస్తున్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో కుటుంబానికి 8 కిలోల చొప్పున జొన్నలను సబ్సిడీపై పంపిణీ చేయాలన్నారు. గతంలో జొన్నలు, మక్కలు, గోధుమలు చౌక దుకాణాల్లో దొరికేవి కానీ సబ్సిడీ బియ్యం పథకం వచ్చాక వీటిని పక్కన పెట్టారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తృణ ధాన్య ఆహారం అందించేందుకు ప్రతిపాదనలు రూపొందించాల్సి ఉంది. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వీటిని అందుబాటులోకి తీసుకుని రావాలి. గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రేషన్ షాపుల ద్వారా జొన్నలు పంపిణీ చేసే విషయాన్ని పరిశీలించాలి. పైలట్ ప్రాజెక్టులో భాగంగా అంగన్ వాడీ కేంద్రాల్లోనూ చిరు, తృణ ధాన్యాలను పంపిణీ చేస్తే బాగుంటందన్న అభిప్రాయం వస్తోది. అంగన్ వాడీ కేంద్రాలలోని పిల్లలకు చిరు, తృణ ధాన్యాల ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యాన్ని అందించవచ్చు. రాష్ట్రమంతటా అమలు చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖను కోరుతున్నారు. అయితే చిరు, తృణ ధాన్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీని భరించే పరిస్థితి లేదు. పైగా వీటిని అన్ని జిల్లాల్లో తీసుకునే అవకాశం కూడా లేదు. గిరిజన జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దీన్ని అమలు చేస్తే మంచి ఫలితాలు రావచ్చు. రైతులను ప్రోత్సహిస్తే సంప్రదాయంగా తృణ ధాన్యాలను పండించడమే కాకుండా ఎక్కువగా వినియోగిస్తారు.



# పరిశ్రమలు పెట్టే యువతకు అన్ని విధాల సాయం





**మధిర ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన**
**వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం**
**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**

**ఖమ్మం,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొస్తే రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని ఎండపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మధిరలో ఏర్పాటవుతున్న ఇండస్ట్రియల్ పార్కు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలనూ ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మధిర పట్టణ విస్తరణకు కావాల్సిన బైపాస్ రోడ్లు నిర్మిస్తాం. ఇండస్ట్రియల్ పార్కుకు రూ.44కోట్లు కేటాయించాం. విద్య, వ్యవసాయక, పారిశ్రామిక కేంద్రంగా మధిరను నిలుపుతాం. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధిచేసుకొని సమగ్రాభివృద్ధి సాధించాలి. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్లితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహమిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తే రుణాలు ఇప్పిస్తాని.. అందుకు తగ్గ వసతులు కల్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ డబ్బులు ఎక్కడ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన వారికి ఉండదని.. అందుకే ప్రభుత్వమే పరిశ్రమలు, వ్యాపారానికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ వసతులు కల్పించి పారిశ్రామిక రంగంలో వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి మధిర నియోజకవర్గంలో పునాది పడిందన్నారు. ఎప్పుడూ వ్యవసాయం అని ఒకే రంగంపై ఆధారపడితే క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ఇబ్బందులు పడతామని... వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధి చేసుకొని సమగ్ర అభివృద్ధి సాధిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో బాగా చదువుకున్న వారు ఉన్నారని.. అందరికీ ఉద్యోగాలు రావని.. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్ళితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇదే దేశ భవిష్యత్తుకు మంచిదని తెలిపారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు సమాజంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు మరింత ముందుకు వెళ్లేందుకు బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు ఇప్పించి వ్యాపారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మధిరలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం దశాబ్దాల కల అన్నారు. 55 ఎకరాల్లో నిర్మించనున్న పార్కుకు 44 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. మధిర పార్కు పనులకు వెంటనే టెండర్లు పిలిచి వేగంగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత పరిశ్రమల వైపు వచ్చేందుకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.మధిర ఇండస్ట్రియల్ పార్కును అనుసంధానించేందుకు రెండు వైపులా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి యువత ఈ పారిశ్రామిక ప్రాంతాన్ని సందర్శించేలా తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులో తక్కువ ధరలకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లు కేటాయిస్తామని.. కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలను ప్రోత్సహించాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి మధిర సమీపంలో ఉందని.. విజయవాడ-నాగపూర్, దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేలు మధిర నియోజకవర్గం మీదుగా వెళుతున్నాయని.. ఇవి అభివృద్ధికి మూల స్తంభాలుగా పనిచేస్తాయని తెలిపారు. మధిర పట్టణం విస్తరణకు కావలసిన బైపాస్ రోడ్లు నిర్మిస్తామని.. చదువుల కోసం, ఉపాధి కోసం మధుర నుంచి ఖమ్మం, హైదరాబాద్, అమెరికాలో స్థిరపడుతున్నారు ఇక్కడ సమగ్ర అభివృద్ధిని అందిస్తే వారంతా ఇక్కడే స్థిరపడతారని పేర్కొన్నారు. ఇండస్ట్రియల్ వద్ద ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని నియమించి పరిశ్రమలు స్థాపించేందుకు వచ్చే వారి నుంచి దరఖాస్తులు తీసుకోవడం.. సమాచారం అందించడం వంటి బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నేరుగా ఎసి బస్సు

**హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**శ్రీశైలం,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్ నుంచి శ్రీశైలం దేవస్థానానికి ప్రతి రోజూ ఒక ఏసీ బస్సును నడిపించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని సోమవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ప్రతి మండలం నుంచి జిల్లాకేంద్రానికి ఓ ఏసీ బస్సును నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. అవసరమైతే మండల కేంద్రం నుంచి స్థానికుల అవసరాలుంటే హైదరాబాద్‌కు ఏసీ బస్సును వేయనున్నట్లు తెలిపారు. హామీ ఇచ్చిన విధంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రూ.లక్ష వరకు రుణమాఫీ చేశామని.. ప్రస్తుతం రూ.1.50లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. త్వరలోనే రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ నుంచి ఇద్దరు మంత్రులుగా ఉన్నారని.. వారిపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేసుకుంటామని పొన్నం పేర్కొన్నారు.

## రుణమాఫీ కాని వారి వివరాల సేకరణ

**వాట్సాప్ నంబర్ కేటాయించిన బిఆర్ఎస్**
**రుణమాఫీ కాని వారు వివరాలు తెలపండి**
**మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని నిర్ణయించింది. లక్ష కానీ, లక్షన్నరలోపు కానీ బ్యాంకులో రుణం తీసుకొని ఉండి, మీకు రుణమాఫీ జరగకపోతే ఈ 8374852619 వాట్సప్ నంబర్‌కి మీ వివరాలు పంపాలని మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. మా తెలంగాణ భవన్‌లో ఇద్దరు వ్యక్తులను ఈ సమస్య మీదనే నియమించాం అని ఆయన తెలిపారు. తెలంగాణ రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ పేర పట్టాదార్ పాస్ బుక్ కలిగి ఉండి, అదే పాస్ బుక్ మీద రుణం పొంది ఉండి, లక్ష కానీ, లక్షన్నర లోపు కానీ.. మాఫీ కాకపోతే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌కు ఆ వివరాలు పంపొచ్చు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఏ సర్వే నంబర్ మీద రుణం పొందారు.. ఏ గ్రామం, ఏ బ్యాంకు నుంచి రుణం తీసుకున్నారు అనే వివరాలతో ఇతర విషయాలను 8374852619 అనే నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. వివరాలతో మీ రిమార్క్స్ కూడా రాయండి. రుణమాఫీ ఎందుకు కాలేదు.. అధికారులు ఏమన్నారు..? వంటి వివరాలు రాసి పంపించండి అని నిరంజన్ రెడ్డి కోరారు. ఈ వివరాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి మాట్లాడుతాం. చర్చకు పెడుతాం. ప్రభుత్వం ఏం చెబుతదో ఆ వివరాలన్నింటిని సమాజానికి చెబుతాం. ప్రత్యక్షంగా మాటలు అవసరం లేదు.. ఎంత మందికి వచ్చాయి.. ఎంత మందికి రాలేదో తెలుసుకుందాం. రుణమాఫీ కాని వారికి కూడా వచ్చినట్లు చెబుతూ రైతులను, ప్రజలను మోసం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ సర్కార్ దుర్మార్గాన్ని ఎండగడుదాం. 2 లక్షల లోపు రుణాలను ఆగస్టు 15 నాటికి మాఫీ చేస్తామన్నారు. మరి రూపాయికి బదులు అమెరికా డాలర్లు తీసుకొచ్చి చేస్తారేమో చూద్దాం అని రేవంత్ సర్కార్‌పై నిరంజన్ రెడ్డి సెటైర్లు వేశారు.

## స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

**స్కిల్ వర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్య శిక్షణ**
**హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతాం**
**ప్రవాసాంధ్రులతో ముఖాముఖిలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడుల వేటలో భాగంగా ప్రస్తుతంఅమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి.. న్యూజెర్సీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆయన రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం గత వారం శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 17 రకాల కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఇకపోతే హైదరాబాద్‌ను ప్రపంచం లోనే అగ్రగామి నగరంగా నిలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుందని అన్నారు. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..'అని అన్నారు. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగిందని, గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారనని, వచ్చినా నిలబడదని అన్నారని సీఎం చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేనిపోని అపోహలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వాళ్లకు ఇప్పటికే బుద్ధి చెప్పామని, అబద్దాల కోరుల మాటలు తప్పని నిరూపిద్దామని , హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా నిలుపుదామని సీఎం పిలుపునిచ్చారు. ప్రవాసులు తమ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని, ఇకపై తెలంగాణకు సేవలు అందించాలని కోరారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను తీర్చిదిద్దనున్నామని అన్నారు. ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । ఆగస్టు । 6 । 2024


# తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు

**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత అనివార్యం**
**న్యాయకోవిదులతో బిఆర్ఎస్ బృందం భేటీ**
**ప్రకటన విడుదల చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



**న్యూఢిల్లీ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఇవ్వాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశం అయింది. త్వరలోనే సుప్రీంకోర్టులో పార్టీ తరఫున కేసు వేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారని, తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని...పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించి ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘకాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ÷ుప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగాన్ని నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యే ల పైన అర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని... పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. ÷ాజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రుణమాఫీలో కాంగ్రెస్ దొంగ లెక్కలు

**45 లక్షల మంది రైతులకు గాను 16లక్షలకే మాఫీ**
**మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

లక్షలోపు రుణం ఉన్న రైతులు గత ప్రభుత్వ హయాంలో 39 లక్షల మంది ఉంటే, ఆ సంఖ్య ఇప్పటికీ పెరిగి 45 లక్షలు అయింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి, రెండు విడతల్లో కలిపి కేవలం 16 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసింది మరి మిగతా రైతుల రుణమాఫీ సంగతి ఏంటి..? అని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. తెలంగాన రాష్ట్రం కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువు తెలంగాణ వ్యవసాయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు, కరెంట్ ఇచ్చి రైతాంగాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గట్టెక్కించా రని తెలిపారు. వ్యవసాయం మీద ఆధారపడి బతికే రైతులు గుండె మీద చేయి వేసుకుని నిద్రపోయే పరిస్థితిని నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారు. సహజ వనరులైన భూములను, వాటికి అవసరమైన జలాలు, కరెంట్, పెట్టుబడి వంటి సంపూర్ణ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు కేసీఆర్. దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలంగాణ వ్యవసాయాన్ని కీర్తించాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా తెలంగాణ వ్యవసాయం గొప్పగా ఉందని ప్రశంసించారు. నేను కలల కన్నట్లు తెలంగాణ వ్యవసాయం ఉందని స్వామినాథన్ అన్నారని నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. ముందేమో రైతు రుణాలు రూ. 40 వేల కోట్లు అని చెప్పి, చివరకు పత్రికా ప్రకటనల్లో రూ. 31 వేల కోట్లు.. చేశారని అన్నారు. భారతదేశంలోనే తొలిసారి సాహసం చేసి.. వ్యవసాయాన్ని గట్టెక్కిస్తే వారే పది మందికి ఉపాధి కల్పిస్తారనే మదనపడి తన మేధస్సును కరిగించి తెలంగాణ వ్యవసాయాన్ని బాగు చేశారు కేసీఆర్. అందులో భాగంగానే కేసీఆర్ రైతుల రుణాలను మాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారు. 39 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ చేశాం. మిగిలిన వారికి ఎన్నికల తర్వాత చేస్తామన్నాం కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ రైతాంగానికి ఎన్నికలు, ఓట్ల కోసం హోల్ సేల్ అబద్దాలు చెప్పింది కాంగ్రెస్ పార్టీ. వారి మేనిఫెస్టోలో కూడా 2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9నాడు చేసి తీరుతామని చెప్పారు. అవసరమైతే రైతులు రుణాలు అర్జంట్‌గా తెచ్చుకోండని నేటి సీఎం రేవంత్ రెడ్డి నాడు చెప్పారు. ముందేమో రైతు రుణాలు రూ. 40 వేల కోట్లు అని చెప్పి, చివరకు పత్రికా ప్రకటనల్లో రూ. 31 వేల కోట్లు అని ప్రకటించారు. ÷ాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 9న రుణాలు మాఫీ చేస్తామని చెప్పి.. జులై నెలలో కేవలం 6 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రైతుబీమా వచ్చిన తర్వాత సమిష్టిగా ఉండే కుటుంబాల్లో భూములు పంచుకుని వ్యవసాయం చేశారు. తెలంగాణ సర్కార్ దిగిపోయే నాటికి రైతుబంధు ఖాతాలు 69 లక్షల పైచిలుకు ఉంటే రుణాల తీసుకున్న సంఖ్య 60 లక్షల పైచిలుకు ఉంది. మరి ఈ 60 లక్షల పైచిలుకు రుణాలు పొంది ఉన్న రైతుల్లో 5 ఎకరాల్లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య ఎక్కువ. తొంభై రెండున్న శాతం భూమి 5 ఎకరాల్లోపు ఉన్న రైతుల చేతుల్లో ఉంది. అటువంటప్పుడు లక్ష లోపు రుణం కలిగిన ఉన్న రైతుల సంఖ్య 39 లక్షలు ఉంటే.. ఇప్పుడు అది 40 నుంచి 45 లక్షల మధ్యలో ఉండాలి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడుతలో 11 లక్షలు, రెండో విడుతలో 5 లక్షల మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేసింది. మరి మిగతా రైతులు ఎటు పోయారు..? రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్యను జిల్లాలవారీగా ఎందుకు ఇవ్వడం లేదు. ఎందుక గోప్యంగా ఉంచుతున్నారు. మొదటి, రెండో విడుత కలిపి మీరు ఇచ్చినటువంటి డబ్బు రూ. 12 వేల కోట్ల చిల్లర మాత్రమే. మీరు చేసిన ఘనకార్యం ఏందన్నట్టు..? అని నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

## నిండుకుండలా నాగార్జు సాగర్

**ఆరు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల**

**నల్లగొండ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

ఎగువన భారీ వర్షాలతో కృష్ణానది పరవళ్లు తొక్కుతున్నది. వరద పోటెత్తడంతో ఆలమట్టి నుంచి శ్రీశైలం వరకు కృష్ణా, దాని ఉపనదులపై ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేశారు. దీంతో నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు పెద్దఎత్తున వచ్చిచేరుతున్నది. క్రమంగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతో అధికారులు.. సాగర్ గేట్లు తెరిచారు. ఒక్కొక్కటిగా మొత్తం ఆరు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు ఎస్ఈ నాగేశ్వరరావు, సీఈ అనిల్ కుమార్ కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. తొలుత దిగు ప్రాంతాల ప్రజల అప్రమత్తత కోసం మూడుసార్లు సైరన్ మోగించారు. అనంతరం ఒక్కొక్కటిగా ఆరు గేట్లు ఎత్తారు. ప్రస్తుత సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా సుమారు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ సంవత్సరం రెండు పంటలకు ఇకా ధోకా లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు సాగర్‌కు 4,41,183 క్యూసెక్కుల వరద వస్తుండగా, ఔట్‌ఎ÷-లో 40,516 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులుండగా, ప్రస్తుత నీటి మట్టం 580.40 అడుగులకు చేరుకుంది. డ్యామ్? నీటినిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలకు గానూ ప్రస్తుత నీటి నిల్వ 284.16 టీఎంసీలుగా ఉన్నది.

## ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీకి చుక్కెదురు

**సిబిఐ అరెస్టును సమర్థించిన కోర్టు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

మద్య విధానం కుంభకోణంలో దిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు చుక్కెదురైంది. మద్యం విధానంలో అక్రమాలపై సీబీఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్ట్‌ను సవాలు చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టి వేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టి వేసింది. అయితే, బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ ఏడాది మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఊరట లభించినప్పటికీ.. మద్యం విధానంలో అక్రమాలపై కేసు నమోదు చేసిన సీబీఐ.. తిహాడ్ జైల్లో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ కేసులో జులై 12న సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరై నప్పటికీ.. సీబీఐ కేసు కారణంగా ఆయన ప్రస్తుతం కేజ్రీవాల్ జైల్లో ఉన్నారు.

## జమ్మూకాశ్మీర్‌లో.. ఎన్నికలు నిర్వహించండి

**కేంద్రానికి ఖర్గే డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు నిర్దేశిరచిన గడువు ప్రకారం జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తద్వారా అక్కడి ప్రజలు తమ నాయకులను ఎన్నుకుంటారని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి, ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని, తీవ్రవాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని గతంలో మోదీ చెప్పారు. అయితే.. ప్రస్తుతం ఆయన మాటలకు భిన్నంగా జమ్మూలో ఉగ్రదాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 2019 నుంచి ఇప్పటి వరకు 683 ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. 258 మంది జవాన్లు, 170 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఖర్గే పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి జమ్మూలో 25 ఉగ్రదాడులు జరిగాయని.. 15 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా, 27 మంది గాయపడ్డారని తెలిపారు.

## వయనాడ్ సహాయక చర్చల్లో నటుడు పజ్రీశ్

**ఇదే క్రమంలో ఆచూకీ లేకుండా పోయిన నటుడు**

**వయనాడ్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రకృతి సృష్టించిన విలయానికి కేరళలోని వయనాడ్ అతలాకుతలమైంది. ఈ కఠిన సమయంలో కొందరు యువత ప్రాణాలకు తెగించి, సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వారిలో పజ్రీశ్ కూడా ఒకరు. కొండచరియలు విరిగిపడటంతో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ప్రమాదాన్ని లెక్కచేయలేదు. ఎంతో మందిని కాపాడిన అతడి జాడ ఇప్పుడు తెలియకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి విపత్తు గురించి తెలియగానే వయనాడ్‌లోని చూరాల్‌మలకు చెందిన పజ్రీశ్ రంగంలోకి దిగారు. తోటివారికి అవసరం అంటే ఏమాత్రం ఆలోచించకుండా సహాయం చేయడంలో ముందుంటారన్న పేరుంది. ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయని తెలియగానే, రక్షించేందుకు ప్రమాదకర కొండ ప్రాంత మార్గంలో జీప్‌లో వెళ్లారు. అలా రెండుసార్లు పలువురిని కాపాడారు. ఆ తర్వాత కుటుంబంతో కలిసి సురక్షిత ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అంతలోనే సహాయం కోసం మరో ఫోన్ కాల్ వచ్చింది. దాంతో మళ్లీ అదే ప్రాంతానికి జీప్‌లో వెళ్లి తిరిగి రాలేదు. చూరాల్‌మల ప్రాంతంలో ధ్వంసమైన జీప్ కనిపించింది. కానీ అతడి జాడ మాత్రం తెలియరాలేదని స్థానికులు వెల్లడించారు. పజ్రీశ్ అంటే అందరికీ ఇష్టం. మా ఇళ్లలో ఎలాంటి కార్యక్రమమైనా ముందుండి తనవంతు సహకారం అందిస్తాడు. నా కుమార్తె పెళ్లికి అతడు చేసిన సహాయం మరువలేనిది‘ అని మరొకరు తెలిపారు. ఆ కొండ ప్రాంతానికి వెళ్లొద్దని చెప్పినా వినలేదని పజ్రీశ్ స్నేహితులు వెల్లడించారు. ముండక్కై ప్రాంతంలో చాలా మంది చిక్కుకుపోయారని, వారిని రక్షించాలంటూ వెళ్లాడని తెలిపారు. ‘అతడు మా సూపర్ హీరో. ఇప్పుడతడు మా ముందు లేడు‘ అంటూ వాపోయారు. కొండచరియలు విరిగిపడటంతో ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాల్లో వందలాది ఇళ్లు తుడిచిపెట్టుకుపోయాయి. ఆదివారం సాయంత్రం వరకు 222 మృతదేహాలను వెలికితీశారు. ఆచూకీ గల్లంతైనవారి సంఖ్య 180 వరకూ ఉంటుందని అధికారులు తెలిపారు.

## డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

**ముగ్గురు విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ**
**కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్):**

దేశ రాజధాని దిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో దిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది‘ అంటూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా.. సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును దిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.

## షాద్‌నగర్‌లో దళిత మహిళ కేసు

**డిఐతో సహా ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్**

**హైదరాబాద్,ఆగస్ట్5(పీపుల్స్ మోటివేషన్) :**

షాద్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సునీత అనే దళిత మహిళలను హింసించిన కేసులో ఉన్నతాధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ (డీఐ) రామిరెడ్డితోపాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఏసీపీ రంగస్వామి తన నివేదికను సీపీకి సమర్పించారు. నివేదిక ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిని సస్పెండ్ చేసినట్లు సీపీ వెల్లడించారు. షాద్‌నగర్ దళితవాడలో నివసించే నాగేందర్ తన ఇంట్లో 22.5 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు చోరీ అయ్యాయంటూ జులై 24న పట్టణ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన ఎదురింట్లో భీమయ్య, సునీత (35) దంపతులు నివసిస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులపై అనుమానంతో డీఐ రామిరెడ్డి 26వ తేదీన పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. తాము చోరీ చేయలేదని వారు చెప్పడంతో ఇంటికి పంపేశారు. 30వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో పోలీసులు మళ్లీ వచ్చి.. ఠాణాకు తీసుకొచ్చి తీవ్రంగా కొట్టారని బాధిత మహిళ సునీత ఆరోపించారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation


## నాగ చైతన్యను లైన్లో పెట్టిన మెగా డాటర్



విడాకులు తర్వాత మెగా డాటర్ నిహారిక కొంత గ్యాప్ తీసుకుని తిరిగి సినిమాల్లో నటిస్తున్నారు. తొలుత టీవీ షోల్లో హోస్ట్‌గా కనిపించిన నిహారిక తర్వాత వెండితెర మీద హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఒక మనస్సు, సూర్యకాంతం, హ్యాపీ వెడ్డింగ్ వంటి సినిమాల్లో నటించినప్పటికీ నిహారికకు తగిన గుర్తింపు రాలేదు. ఆమె కెరీర్‌లో ఇప్పటి వరకు ఒక్క హిట్ కూడా లేదు. దీంతో పెళ్లి పీటలెక్కింది. చైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది నిహారిక. అయితే మెగా డాటర్ భర్త చైతన్యతో కాపురాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేకపోయింది. అతనితో విడాకులు తీసుకుని మెగా అభిమానులకు గట్టి షాకే ఇచ్చింది. విడాకులు అనంతరం నిహారిక తిరిగి సినిమాల్లో నటిస్తోంది. మంచు మనోజ్ పక్కన హీరోయిన్‌గా నటించేందుకు మెగా డాటర్ నిహారిక గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మనోజ్ నటించే "వాట్ ది ఫిష్" అనే సినిమాలో నిహారిక హీరోయిన్‌గా ఎంపికైంది. ఓ పక్క హీరోయిన్‌గా నటిస్తూనే కొన్ని షోలకు హోస్ట్‌గా వ్యవహరిస్తోంది. మరోవైపు నిర్మాతగా కూడా నిహారిక ఎంట్రీ ఇవ్వబోతోంది. నిహారిక సమర్పణలో పింక్ పిక్చర్స్ దామోదర్ బ్యానర్‌పై "కమిటీ కుర్రాళ్లు" పేరుతో ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు నిహారిక. ఇటీవలే సిద్దు జొన్నలగడ్డ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయించారు. ఆగస్టు 9న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆగస్టు 5న మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరబాద్‌లోని ఓ ప్రముఖ స్టార్ హోటల్‌లో జరపనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఈవెంట్‌కు గెస్ట్‌గా నాగచైతన్య వస్తున్నాడని సమాచారం. మెగా హీరోలు అంతమంది ఉండగా ఈవెంట్‌కు అక్కినేని హీరో నాగచైతన్య ఆహ్వానించడంపై అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అసలు నాగచైతన్యను నిహారిక ఎందుకు పిలిచింది అంటూ మెగా అభిమానులు షాక్ అవుతున్నారు. సినిమా ట్రైలర్‌ను సైతం మెగా హీరోలను కాదని సిద్దు జొన్నలగడ్డ చేత రిలీజ్ చేయించారు. దీంతో మెగా బ్రాండ్ నుంచి నిహారిక బయటపడాలనే ఇదింతా చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు నిర్మాతగా మారిన నిహారిక తన తర్వాత సినిమాను నాగ చైతన్యతో ప్లాన్ చేసి ఉండవచ్చని , అందుకే అతన్ని గెస్ట్‌గా ఆహ్వానించి ఉండవచ్చనే మాటలు వినిపిస్తున్నాయి. మరి నిహారిక కోసం చైతన్య ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వస్తారో లేదో చూడాలి.

## 'కల్కి'లో కమల్‌హాసన్ పాత్రను వదులుకున్న హీరో?





పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన తాజా చిత్రం కల్కి. బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయాన్ని నమోదు చేయడమే కాదు.. ఇటీవలకాలంలో రూ.వెయ్యి కోట్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే లాంటి భారీ తారాగణం ఈ చిత్రంలో నటించింది. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ రూ.600 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ పాత్రలు అందరినీ ఆకట్టుకున్నాయి. కమల్ పాత్ర నిడివి తక్కువే అయినప్పటికీ రెండో భాగంలో చాలా కీలకం కాబోతోంది. సైన్స్ ఫిక్షన్ కు పురాణాలను ముడిపెట్టిన దర్శకుడి ఆలోచన అందరికీ నచ్చింది. దీంతో రెండో భాగం ఎప్పుడు వస్తుందా? అని అందరూ ఎదురుచూస్తున్నారు. కమల్ హాసన్ తన విలనిజాన్ని ఎలా పండించాడు అనేది తెలుసుకోవాలంటే రెండో భాగం విడుదలయ్యేంత వరకు ఎదురుచూడాల్సిందే. ఈ సినిమాలో విలన్ పాత్ర కోసం దర్శకుడు నాగ్ అశ్విన్ ముందుగా కమల్ ను సంప్రదించగా తర్వాత చెబుతాను అన్నారుకానీ నటిస్తాను అని కచ్చితంగా చెప్పలేదు. దీంతో దర్శకుడు కమల్ నటించనంటే ఎవరిని తీసుకోవాలా అనే ఆలోచనలో పడ్డారు. చివరకు ఆయన మళయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వైపు మొగ్గుచూపారు. కమల్ చేయనంటే ఆ పాత్రకు ఆయన బాగా న్యాయం చేస్తాడని భావించారు. అయితే ఈలోగానే కమల్ కబురు పంపారు. తాను ఈ సినిమాలో నటిస్తున్నట్లు చెప్పారు. ఈ సినిమాలో నటించినందుకు ఆయనకు భారీగా పారితోషికం ఇచ్చారు. ఒకరకంగా మోహన్ లాల్ చేసినా ఈ సినిమాకు బాగా కలిసివచ్చేదని, కమల్ నటిస్తానని చెప్పడంతో మోహన్ లాల్ కు మిస్సయిందంటున్నారు. రెండో భాగంలో పురాణ కథలతో కమల్ పాత్రను ముడిపెట్టాల్సి ఉంటుంది. ఈ రెండు అంశాలకు లింకు ఏమిటా అని ప్రేక్షకులు ఆలోచనలో పడ్డారు. మొదటిభాగం కన్నారెండో భాగం బాగా ఆడుతుందనే అంచనాలు కూడా ఉన్నాయి.

## డైలమాలో డబుల్ ఇస్మార్ట్ రిలీజ్

పూరి జగన్నాథ్ తాజా చిత్రం డబుల్ ఇస్మార్ట్. రామ్, కావ్య థాపర్ హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ కార్యక్రమం విశాఖలో ఘనంగా జరిగింది. విడుదలకు కేవలం కొన్ని రోజులు మాత్రమే సమయం ఉన్న ఈ చిత్రం నైజాం పంచాయితీ ఇంకా ఎటూ తేలలేదు. కారణం పూరి గత చిత్రం లైగర్. విజయ్ దేవర కొండా హీరోగా పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఇండస్ట్రీ డిజాస్టర్ లలో ఒకటిగా నిలిచింది. ఈ సినిమాను భారీ ధర వెచ్చించి నైజాం రైట్స్ కొనుగోలు చేసాడు వరంగల్ శ్రీను. లైగర్ ఫ్లాప్ తో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు భారీగా నష్టపోయారు. తమకు నష్ట పరిహారం చెల్లించకుండా నైజాంలో డబుల్ ఇస్మార్ట్ విడుదలను నిలిపివేయాలని డిస్ట్రిబ్యూటర్లు మరియు ఎగ్జిబిటర్లు ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించారు. కొందరు ఈ విడుదలను బహిష్కరించాలని కూడా నిర్ణయించుకున్నారు.దీంతో డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ డైలమాలో పడింది. ఇటీవల ఈ వివాదాన్ని పరిష్కరించడం కోసం భేటీల మీద భేటీలు జరిగాయి కానీ ఎటు తేలలేదు. ఫైనల్ గా ఈ వ్యవ్యరంలోకి నైజాం టాప్ డిస్ట్రిబ్యూటర్, ఫైనాన్షియర్ మరియు నిర్మాత ఏషియన్ సునీల్ రంగంలోకి దిగారు. లైగర్ ను కొని నష్టపోయిన డిస్ట్రిబ్యూటర్ వరంగల్ శ్రీనుకు అలాగే ఎగ్జిబిటర్లకు ఏషియన్ సునీల్ కొంత మొత్తం నష్టపరిహారం చెల్లించి, ఏషియన్ సునీల్ నిర్మాణంలో పూరి జగన్నాథ్ ఓ సినిమా చేసేలా ఒప్పందం చేసినట్టు తెలుస్తోంది. ఇందుకు ఇరు పక్షాలు అంగీకరించారని సమాచారం అందుతోంది. మరోవైపు డబుల్ ఇస్మార్ట్ ఇండియా థియేట్రికల్ రైట్స్ ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ నిర్మాత నిరంజన్ రెడ్డి రూ. 60 కోట్లకు కొనుగోలు చేసారు. ఆగస్టు 15న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుంది డబుల్ ఇస్మార్ట్.




## పుష్ప నుండి అదిరిపోయే అప్‌డేట్..



టాలీవుడ్ మోస్ట్ వెయిటెడ్ సినిమాలలో పుష్ప -2 ఒకటి. అల్లు అర్జున్ హీరోగా క్రియేటివ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప ఊహించిన దాని కంటే విజయం సాధించడం, నేషనల్ వైడ్‌గా సూపర్ హిట్ అయింది. ముఖ్యంగా ఈ చిత్రంలోని పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్..తగ్గేదేలే అనే డైలగ్ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిపోయింది. ఇప్పుడు 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్' ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు హీరో, దర్శకుడు. ముందుగా అనుకున్న కథలో చాలా మార్పులు చేర్పులు చేసి పుష్ప - 2ను తెరకెక్కిస్తున్నాడు. డిసెంబర్ 6న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు మేకర్స్. పుష్ప -2 ఫస్ట్ విడుదల చేయగా రికార్డు స్థాయి వ్యూస్ తో టాలీవుడ్ ని షేక్ చేసింది. ఈ చిత్రం నుంచి ఏ అప్‌డేట్ వచ్చినా ఎలాంటి ప్రమోషన్ కంటెంట్ విడుదలైన రికార్డు వ్యూస్‌తో దూసుకెళ్లింది. కాగా ఇటీవల పుష్ప సినిమాపై అనేక రూమర్స్ వినిపించాయి. హీరో , దర్శకుడికి మధ్య విభేదాలు వచ్చాయని షూటింగ్ ఆపేశారని, డిసెంబరులో ఈ సినిమా రాదు అంటూ రకరకాల పుకార్లు షికార్లు చేసాయి. అవేవి నిజం కాదని, ప్రస్తుతం పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో ఉన్నారని. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు షూటింగ్ లో పాల్గొంటున్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ఎంతో హైలైట్‌గా వుండబోతున్నాయి. అంతేకాదు రేపు థియేటర్‌లో ఈ పతాక సన్నివేశాలు గూజ్ బంప్స్ వచ్చే విధంగా ఉండబోతున్నాయి. అల్లు అర్జున్ అభిమానులు మరో బ్లాక్‌బస్టర్ కోసం వెయిట్ చేయడమే తరువాయి అంటున్నారు చిత్ర యూనిట్ సభ్యులు.

## ప్రభాస్‌తో పెళ్లి నిజమైతే బాగుండు అనుకున్నా



గత కొన్నేళ్లుగా పాన్ ఇండియా స్టార్ 'ప్రభాస్' పెళ్లి పెద్ద చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పలువురు హీరోయిన్స్‌తో పెళ్లంటూ సోషల్ మీడియాలో న్యూస్ చక్కర్లు కొట్టాయి. ఈ జాబితాలో అనుష్క శెట్టి, కృతి సనన్ సహా పాయల్ రాజ్‌పుత్ కూడా ఉన్నారు. ప్రభాస్‌తో పాయల్ పెళ్లైందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ రూమర్‌పై తాజాగా పాయల్ పాప స్పందించారు. ప్రభాస్‌తో పెళ్లైందంటూ వచ్చిన వార్త నిజమైతే బాగుండు అని సరదాగా అన్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 వేడుకలు జరగగా.. అవార్డుల ప్రదానోత్సవంలో పాయల్ రాజ్‌పుత్ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇప్పటివరకూ మీ గురించి వచ్చిన ఫన్నీ రూమర్ ఏంటి?అనే ప్రశ్నకు పాయల్ బదులిచ్చారు. 'ప్రభాస్‌తో నా పెళ్లైందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. వాటిని చూసి నేను బాగా నవ్వుకున్నా. ఆ వార్తలు నిజమైతే బాగుండు అని కూడా అనుకున్నా' అని సరదాగా అన్నారు. ప్రభాస్ అంటే తనకు ఎంతో ఇష్టమని పాయల్ పలు సందర్భాల్లో చెప్పారు. అవకాశం వస్తే ఆయనతో యాక్ట్ చేస్తానని కూడా చెప్పారు.'ఆర్ఎక్స్ 100' చిత్రంతో పాయల్ రాజ్‌పుత్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తొలి చిత్రంతోనే తెలుగు యువత హృదయాలు దోచుకున్నారు. వెంకీమామ, ఆర్‌డీఎక్స్ లవ్, డిస్కో రాజా, జిన్నా, తీస్ మార్ ఖాన్, మాయాపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. ఇటీవల రక్షణ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమాలో పాయల్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం గోల్‌మాల్, ఏంజెల్, కిరాతక సినిమాల్లో నటిస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com